# బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..

## రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్



ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఇవాళ(గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

# సజీవ ఆశలు ఆవిరి..

## మట్టి దిబ్బల కింద కూలిన బతుకులు



సజీవ ఆశలు ఆవిరయ్యాయి. ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు మట్టిదిబ్బల కింద కలిసిపోయాయి. దాదాపు 11 రెస్క్యూ బృందాలు చేసిన ప్రయత్నాలు చివరికి విఫలమయ్యాయి. టన్నెల్‌లో కూరుకుపోయినవారి మృతదేహాలను శుక్రవారం అర్ధరాత్రిదాకా శ్రమించి బయటకు తీసిన రెస్క్యూ సిబ్బంది.. పోస్టుమార్టం కోసం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం నేడు అధికారికంగా ప్రకటించే అవకాశమున్నది. ముందుగా చిక్కుకుపోయిన కార్మికులను గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్‌తో గుర్తించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే జీపీఆర్ ద్వారా జీరో పాయింట్ వరకు చేరుకొని ఆ ప్రదేశమంతా స్కాన్ చేశారు. రిపోర్టు ఆధారంగా స్పాట్లను గుర్తించి కొత్తగూడెం నుంచి అండర్ గ్రౌండ్లో పనిచేసే సింగరేణికి చెందిన అనుభవజ్ఞులైన కార్మికులను రప్పించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ర్యాట్ మైనర్స్ టీం, సింగరేణి బృందంతో హై లెవెల్ రెస్క్యూ ఆపరేషన్ చేసి టీబీఎం ముందు భాగంలో చిక్కుకున్నారని గుర్తించి మట్టిదిబ్బలు, బురదను తొలగించి మృతదేహాలను బయటకు తీసినట్టు తెలిసింది. శుక్రవారం రాత్రంతా ఇక్కడ ఉద్విగ్న వాతావరణం నెలకొనగా చివరికి విషాదమే మిగిలింది.

# ముగిసిన కులగణన రీసర్వే

3.5 లక్షల కుటుంబాలకు గాను 15 వేల కుటుంబాల నుంచే వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 13 రోజులపాటు మొక్కుబడిగా సాగిన కులగణన రీసర్వే శుక్రవారం నాటితో ముగిసింది. మూడంచెల విధానంలో రెండో విడత చేపట్టిన ఈ ప్రక్రియకు ప్రజల నుంచి స్పందన కరువైంది. తొలి విడతలో మిగిలిన సుమారు 3.5 లక్షల కుటుంబాలకు గాను కేవలం 15 వేల ఇండ్ల వివరాలనే సేకరించడం సర్వే తీరుకు అద్దం పడుతున్నది. దీంతో ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై బీసీ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం నిరుడు నవంబర్‌లో ఆర్థిక, సామాజిక, రాజకీయ వివరాల సేకరణ పేరిట కులగణన సర్వేను ప్రారంభించింది. మూడు నెలల్లో సుమారు రాష్ట్రంలోని 3.56 కోట్ల మంది అంటే 97.1 శాతం వివరాలు సేకరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఇంకా సుమారు 16 లక్షల మంది సర్వేలో పాలుపంచుకోలేదని వెల్లడించింది. ఈ మేరకు నివేదికను ఫిబ్రవరి 4న నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టింది. సర్వే నిర్వహించిన తీరు అసమగ్రంగా ఉన్నదని, బీసీ జనాభాను ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపిందని ప్రతిపక్షాలు, బీసీ సంఘాలు మండిపడ్డాయి. సర్వేలోనే లోపాలను సోదాహరణంగా ఎత్తిచూపాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ నెల 16 నుంచి 28 వరకు రీసర్వే చేపట్టింది.

# దక్షిణాది రాష్ట్రాల తిరుగుబాటు తప్పదు



హైదరాబాద్, ఫిబ్రవరి 28 : దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటు సీట్లను పెంచకుండా శిక్షించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అలా జరిగితే దక్షిణాది రాష్ట్రాల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దక్షిణాది సీట్లు తగ్గవంటూ అమిత్ షా చెబుతున్నారని, పెంచబోమన్న లాజిక్ అందులో కనబడుతోందని వ్యాఖ్యానించారు. ఉత్తరాది బీమారు(బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీ) రాష్ట్రాలకు సీట్లు పెంచుకుని, శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ పన్నాగం పన్నిందని ఆరోపించారు. కేంద్రం సూచనలు పాటిస్తూ జనాభాను నియంత్రించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్రను తప్పకుండా తిప్పికొడతామని ప్రకటించారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. డీలిమిటేషన్‌లో లోక్‌సభ సీట్లు తగ్గబోవని చెబుతున్న అమిత్‌షా దామాషా పద్ధతిలో ఎన్నిసీట్లు పెంచబోతున్నారో ఎందుకు చెప్పడం లేదని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ సీట్ల పెంపులో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రాతిపదిక ఏమిటని అడిగారు. ఇప్పుడున్న సీట్ల దామాషానా? జనాభా దామాషానా? చెప్పకుండా తగ్గవంటూ స్పష్టత లేని సమాధానం అమిత్‌షా ఎలా ఇస్తారన్నారు. నియోజకవర్గాల పునర్విభన ద్వారా బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బీమారు రాష్ట్రాల సీట్లు పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాల సీట్లు, ఓట్లతో పని లేకుండా శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు.ఇది దేశంలో తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సీట్ల దామాషా ప్రకారం 17 సీట్లకు ఇంకా 9 సీట్లు కలిసి మొత్తం 26 సీట్లు రావాలన్నారు. సీట్ల దామాషా కాదంటే 1971 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని సీట్ల పెంపును ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత యాభై ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించడంతో జనాభా బాగా తగ్గిందని చెప్పారు. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు పాటించకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగిందన్నారు. ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకొని, దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా, రాజకీయంగా నిర్వీర్యం చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దక్షిణాదిలో బీజేపీకి బలం లేనందున ఇక్కడి రాష్ట్రాలకు కేంద్రంలో న్యాయమైన వాటా ఇవ్వకూడదన్నదే ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే పన్నుల వాటాల్లో జనాభా తక్కువైన కారణంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోతోందని చెప్పారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి పంపిస్తే రాష్ట్రానికి 42 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయని చెప్పారు. జనాభా, పేదరికం ఎక్కువగా ఉన్న కారణంగా బిహార్‌కు రూపాయికి 7.6 రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు రూపాయికి 3 రూపాయలు ఇస్తున్నారని ప్రస్తావించారు. భాష అనేది ఇష్టంతో నేర్చుకునేదని, బలవంతంగా ఏదైనా భాషను రుద్దాలని ప్రయత్నిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తెలంగాణలో నిర్బంధంగా తెలుగు భాషను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. జీవోలను కూడా తెలుగులో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలందరి మీద ఉందని చెప్పారు. ఈ ప్రాచీన భాషను కనుమరుగు చేసే ప్రయత్నాలను ఏ మాత్రం ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. యూపీఎస్సీ పరీక్షలను తెలుగులో కూడా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ భాషలకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. వివిధ భాషలు, సంస్కృతుల సమ్మేళనమే భారత దేశమని, ఒక భాషను ఇతరులపై రుద్ది, రాజకీయ ప్రయోజనాలు పొందాలని ఎవరైనా చూస్తే ప్రజలు తిప్పికొడతారని అన్నారు.

**పదేళ్లలో కేసీఆర్ కదల్లేదు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే వరంగల్ ఔటర్ రింగు రోడ్డు, విమానాశ్రయం ముందుకు కదిలాయని రేవంత్ చెప్పారు. కేసీఆర్ తన పదేళ్ల కాలంలో ఎప్పుడూ ఈ పని చేయలేదన్నారు. ఇలాంటి వాటి కోసమే పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నామని చెప్పారు. కోచ్ ఫ్యాక్టరీని తామే సాధించుకువచ్చామన్నారు. రాష్ట్రానికి అవసరమైన అనుమతులు, నిధుల కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళతామని రేవంత్ స్పష్టం చేశారు. తాము ప్రత్యేక విమానాల్లో దుబాయ్‌కు, ఇతర దేశాలకు వెళ్లలేదని, ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందా చేయలేదని ఎద్దేవా చేశారు.

# స్వయం ఉపాధి పథకాలకు రుణాలివ్వండి

**ప్రభుత్వం తరపున మార్జిన్ మనీ, సబ్సిడీలిస్తాం.. 2న రూ.6000 కోట్ల విలువైన యూనిట్ల పంపిణీ**

**గత ప్రభుత్వ పాలనలో ఆయా కార్పొరేషన్లపై నిర్లక్ష్యం**

**మూసీ నిర్వాసితులకు ఆర్థిక చేయూత అందించాలి**

**బ్యాంకర్లతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్, ఫిబ్రవరి 28( ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల అమలుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం తరపున మార్జిన్‌మనీ, సబ్సిడీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, నిరుద్యోగ యువతకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు. స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రూ.6,000కోట్ల విలువైన వివిధ యూనిట్లను వనపర్తిలో ఈ నెల 2న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రజాభవన్‌లో శుక్రవారం బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'రైజింగ్ తెలంగాణ'లో బ్యాంకర్ల పాత్ర కీలకమని, ప్రపంచాన్ని ఆకర్షించేలా తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని చెప్పారు. స్వయం ఉపాధి పథకాల ప్రారంభం, సంక్షేమ పథకాల అమలును ఓ పండుగలా నిర్వహించనున్నామని, ఇవి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎస్‌డీపీ)ని పెంచుతాయన్నారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐల ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేస్తున్నామన్నారు. ఒక్క వ్యవసాయ రంగానికే బడ్జెట్‌లో రూ.52వేల కోట్లను కేటాయించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయిస్తున్నామని, 1000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్‌కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులయ్యేవారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూత అందించాలని కోరారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)కు ఆర్థిక చే యూత అందించేందుకు బ్యాంక ర్లు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభు త్వ పాలనలో కార్పొరేషన్లపై తీవ్ర నిర్లక్ష్యం చూపారని ఆరోపించారు.

3 ఎకరాల వరకు రైతు భరోసా జమ చేయండి: భట్టి

రైతుభరోసాలో భాగంగా 3 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సా యం సొమ్మును జమ చేయాలని సంబంధిత శాఖల అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకులు గోపీతో నిర్వహించిన సమీక్షలో ఆయ న మాట్లాడుతూ.. రైతు భరోసా కింద లబ్ధి పొందిన రైతుల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శనకు పెట్టాలని ఆదేశించారు. రైతు భరోసా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అయిందా? లేదా? అన్నది ముందుగానే నిర్ధారించుకోవాలని సూచించారు.

# పిటిషన్.. మెట్రో పరేషాన్..

హైదరాబాద్ సిటీ: ఓల్డ్‌సిటీ మెట్రో పనులపై టెన్షన్ మొదలైంది. కారిడార్‌లో చేపడుతున్న 7.5 కిలోమీటర్ల పనుల్లో ఉన్నటువంటి వారసత్వ కట్టడాలపై మెట్రో ప్రభావం ఎంత ఉంటుందో తెలిపేలా హెరిటేజ్ ఇంపాక్ట్ అసెస్?మెంట్ జరగలేదని, పనులను తక్షణమే ఆపాలని యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (ఏపీడబ్ల్యూఎఫ్) సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ రహీమ్ హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ (హెచ్‌ఏఎంఎల్) అధికారులు ఆందోళనకు గురవుతున్నారు.

హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం, హెచ్‌ఎండీఏతో కలిసి కౌంటర్ దాఖలుకు సమాయత్తమవుతున్నారు. ఓల్డ్‌సిటీ కారిడార్‌కు సంబంధించిన భూసేకరణ పనులను అధికారులు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. మొత్తం 1100 ఆస్తుల్లో భాగంగా ఇప్పటివరకు 220 మంది ఇంటి యజమానులకు, 250 మంది కిరాయిదారులకు తగిన పరిహారం అందించి ఇతర ప్రాంతాలకు పంపించారు. ఇదే సమయంలో ఖాళీచేసిన ఇళ్లు, కమర్షియల్ భవనాలను కూల్చివేయిస్తున్నారు. ఇదిలాఉండగా, నూతనంగా నిర్మిస్తున్న చాంద్రాయణగుట్ట



– ఎంజీబీఎస్ కారిడార్‌లో చార్మినార్, ఫలక్‌నుమా వంటి వారసత్వ కట్టడాలు ఉన్నాయని, తెలంగాణ హెరిటేజ్ యాక్ట్, ఇతర చట్టాల ప్రకారం స్వతంత్ర నిపుణుల కమిటీతో అంచనా వేయలేదని మహమ్మద్ రహీమ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు మొఘల్‌పురా టూంబ్స్, దారుల్‌షిఫా మసీదు తదితర వారసత్వ కట్టడాలు కూడా ఈ మార్గంలో ఉన్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకుని మెట్రోను ప్రత్యామ్నాయ మార్గంలో నిర్మించాలని పిటిషన్‌లో కోరారు. దీంతో పనులపై ప్రభావం పడుతుందా అని హెచ్‌ఏఎంఎల్ అధికారులు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థకువెన్నుదన్ను

### -భవితకు పునాది విద్య సూర్యదేవర అజిత




**అక్షర విజేత ఖమ్మం:**

సమాజ ప్రగతికి విద్య పునాది, విద్య ద్వారానే జగతి ప్రగతి మార్గాన పయనిస్తుందని బాలాజీనగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సూర్యదేవర అజిత అన్నారు.

శుక్రవారం బాలాజీనగర్ ఉన్నత పాఠశాల పదవ తరగతికి చెందిన 24 మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షల సామాగ్రి పంపిణీ కార్యక్రమం లో పాల్గొని అజిత మాట్లాడారు.పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్నాయని, విద్యార్థులు పదవతరగతిలో మంచిఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయిని అజిత విద్యార్థులను కోరారు.ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అన్నివేళలా అండదండలు అందిస్తుందని ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ పరిశపుల్లయ్య చెప్పారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్యాంసుందర్, రాములు, భారతి, కస్తూరిగాంధీ, ఝాన్సీ రాణి, రాజశేఖర్, కైలాసరావు, నాగిరెడ్డి, శేఖర్ బాబు, రజియాభాను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మకు నీరెత్తిన విద్యా శాఖాధికారులు..

**- రంగారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా కొత్త బ్రాంచ్ ప్రైవేటు పాఠశాలలకు అనుమతి...**

**-మండల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యా శాఖాధికారులతో కుమ్మక్కై అనుమతులు...**

**-ఫైర్ సేఫ్టీ ట్రాఫిక్ పోలీసులు అనుమతి లేకుండా కొత్త బ్రాంచ్ విద్యాసంస్థలకు పర్మిషన్లు...**







హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాశాఖ కు మంత్రి లేకపోవడంతో విద్యాశాఖ అధికారులు పలుకుబడి కలిగిన బడా నాయకులతో కుమ్మక్కై విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారు..ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, హైదర్గూడా లో అత్తాపూర్ ఓ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇవ్వడంతో అదే పాఠశాల యాజమాన్యం కూత వేటు దూరం లో యదేచ్ఛగా ఉప్పరపల్లిలో మరో బ్రాంచ్ ప్రారంభించి, మరో అడుగు దూరంలో ఇదే పాఠశాల యాజమాన్యం శివరాం పల్లిలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కింద సెల్లార్ ఉన్నా ,ట్రాఫిక్ పోలీసుల నుంచి అనుమతి లేకుండా ఫైర్ సేఫ్టీ ,బిల్డింగ్ కు సెట్ బ్యాక్ లేకుండా, ముఖ్యంగా పార్కింగ్ స్థలం లేని బిల్డింగును ప్రైవేటు పాఠశాలకు అనుమతి ఇవ్వడం శోచనీయం.. ఇదే పాఠశాల అత్తాపూర్ బ్రాంచ్ బిల్డింగ్ కింది భాగంలో మొత్తం బేకరీ ఉండడం గమనార్హం. ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని తల్లితండ్రులు , స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శివరాంపల్లిలో కొత్తగా ప్రారంభం కానున్న ఓ బడా కార్పొరేట్ బ్రాంచ్ పాఠశాలకు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి మరియు రంగారెడ్డి జిల్లా విద్యాధికారి తో కుమ్మక్కై పర్మిషన్లు ఇవ్వుటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలకు పూర్తి నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఈ విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో మండల స్థాయి విద్యాధికారులు, జిల్లా స్థాయి విద్యా అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో విద్యాశాఖ అస్తవ్యస్తంగా తయారయింది. రాష్ట్రంలో అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు రంగారెడ్డి జిల్లాలో ఉండటంతో విద్యా వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా విద్యా హక్కు చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి అని కోరారు.

## సిద్దార్థ స్కూల్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు




**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

సైన్స్ ఎగ్జిబిషన్ తో పాటుగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించిన స్కూల్ యాజమాన్యం

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిద్దార్థ స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ లో అనేక అంశాలను ప్రదర్శించారు. సైన్స్, ఇంజనీరింగ్, పర్యావరణం, వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రదర్శనలు ఆకట్టుకునే విధంగా వున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ మద్రు హనుమంత రావు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ లు విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, క్రసజనాత్మకత ను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్దులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు అనేక వైజ్ఞానిక, సాంకేతిక అంశాలను సందేశాత్మక అంశాలను ప్రదర్శనలో వుంచారని, పలువురు తల్లిదండ్రులు, విద్యార్ది సంఘాల నాయకులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ నందు దాదాపుగా 100 రకాల వెజ్ టేరియన్ ఫుడ్ ఐటమ్స్ లను విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసి తీసుకుని వచ్చారని, అవి ఎంతో రుచికరంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది...

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని సాహితి హై స్కూల్ ప్రిన్సిపాల్ తీగల ఉపేందర్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆ దిశగా ప్రోత్సహించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. సమాజ నిర్మాతలు విద్యార్థులని, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేలా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాళిదాస్ ,సురేష్ కుమార్, దయాకర్ ,రాజశేఖర్, శంకర్,రామకృష్ణ ,గాయత్రి ,ఝాన్సీ, మాధవి, విజయ, తహసిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం







**అక్షర విజేత ఖమ్మం:**

ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటానమస్ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి పి అనిత అధ్యక్షతన ప్రిన్సిపల్ మహమ్మద్ జకీరుల ముఖ్య అతిథిగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కీనోటు స్పీకర్ గా రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ పి రాంబాబు పాల్గొన్నారు “ఏంపవరింగ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్”ఈ సంవత్సరపు సైన్స్ దినోత్సవానికి థీమ్ నిర్ణయించడం జరిగిందని వివరించారు విజ్ఞాన శాస్త్రంలో భారతదేశ ఎంతో ప్రగతిని సాధించిందని అగ్రదేశాల సరసన భారత్ నిలిచినందుకు గర్వపడుతున్నామని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎండీ. జేకిరుల్లా మాట్లాడుతూ నేటి ప్రపంచం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగం నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యుగంలోకి ప్రవేశించిందని నేడు సైన్స్ మరియు సోషల్ సైన్సెస్ విభాగాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నేటి విద్యార్థులకు నూతన ఆవిష్కరణలకు కళాశాల అధ్యాపకుల సహకారము ఉంటుందని వారి సేవలను వినియోగించుకొని నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలియజేశారు. ముఖ్యఅతిథి రాంబాబు మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ చేసిన కృషిని వివరించారు భారతదేశానికి భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రైజ్ రావడం ద్వారా భారతదేశం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని విజ్ఞాన శాస్త్రంలో అనేక ఆవిష్కరణలకు ఇది దోహద పడిందని నేటి అంతరిక్ష రంగంలో భారతదేశం ప్రపంచ అగ్రదేశాలను వెనక్కి నెట్టేలా నేడు అనేక ఆవిష్కరణలను చేస్తుందని ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని వివరించారు కళాశాలలోని ఫిజిక్స్ డిపార్ట్మెంట్ లో గల రోబోటిక్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులను ఆధునిక సాంకేతిక వైపు మళ్ళిస్తున్నందుకు అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు కళాశాలలోని వివిధ డిపార్ట్మెంట్లు లో సైన్స్ డే ను నిర్వహించి విద్యార్థులకు



వివిధ పోటీలను నిర్వహించి నందుకు వివిధ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్, వన్ మినిట్ షో, ఇన్నోవేటివ్ ఐడియాస్, వకృత్వ, పోస్టర్ ప్రదర్శన అంశాలలో జిల్లా స్థాయి పోటీల లో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ సూరంపల్లి రాంబాబు ను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ హెచ్ఓడి పి అనిత ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి వైస్ ప్రిన్సిపాల్ సైన్సెస్ భానోత్ రెడ్డి ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ సునంద , భౌతిక శాస్త్ర విభాగ ఆచార్యులు శ్రీ బి శ్రీనివాస్ శ్రీ కె కిరణ్ కుమార్ శ్రీ బి రాజశేఖర్, శ్రీ ధర్మయ్య శ్రీమతి మీ అనురాధ పాల్గొన్నారు. ఈ క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి, వివిధ విభాగాల నుండి అధ్యాపకులు కె. కార్తిక్, డాక్టర్ పి. రవికుమార్, పి.శ్రీనివాస్, డాక్టర్ పి రామచంద్ర రావు, బిందుశ్రీ, ఇంద్రాణి, డాక్టర్ పి. విజయకుమార్, ప్రభాకర్, జే.అనిత కుమారి, గౌసియా షేక్, కె. మధు, డాక్టర్ పి పూర్ణచంద్రరావు డాక్టర్ ఎన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు సుజాత ఉద్యోగ విరమణ అభినందన సభ.

### -తపస్ బృందం ఘన సత్కారం.

**- అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మండల ప్రజా పరిషత్ శేరిగూడ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు సుజాత ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం ఎంపిపిఎస్ శేరిగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు ప్రవీణ్ కుమార్, పాఠశాల టీచర్ ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుజాత టీచర్ 2002 వ సంవత్సరంలో పూర్వపు మహబూబ్ నగర్, జిల్లా నారాయణపేట ప్రాంతంలోని ఊట్కూరు మండలంలో ఎస్.జి.టి టీచర్ గా జాయిన్ అయ్యి ఆ తర్వాత అమన్ గల్ మండలంలో, మాడుగుల మండలంలో విధులు నిర్వహించి, 2024 సంవత్సరం జూలై నెలలో జరిగిన సాదరణ బదిలీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడ పాఠశాలలో జాయిన్ అయి 61 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరై తపస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వడ్ల రాజేందర్, రాపోలు ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో సుజాతకు శాలువతో సన్మానం చేసి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర





నాయకులు కె.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, ఉపాధ్యక్షులు ఉదారి నరసింహ, మండల మీడియా కన్వీనర్ పి.మహేష్, శేరిగూడ కాంప్లెక్స్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు ఎంపీపీఎస్, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సుజాత 23 సంవత్సరాలు విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు జరిగింది.





# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు.





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి.**

**-గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

అక్షర విజేత ఖమ్మం:

మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ– ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంహెచ్ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం అత్యున్నత దిశగా అడుగేయడానికి కారణం సైన్స్.






**-కురిమిద్ద ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

చక్రం నుంచి విమానం దాకా, నిప్పు నుంచి అణుబాంబు దాకా, నాటకాల నుంచి త్రీడి సినిమాల దాకా, బ్లాక్ అండ్ వైట్ టీవీల నుంచి ఎల్‌సీడీ, ఎల్ఈడీల దాకా, ఉత్తరాలు మొదలుకొని సెల్‌ఫోన్, అంతర్జాలం వరకు ప్రపంచం అత్యున్నత దిశగా అడుగేయడానికి సైన్స్ మూలకారణమని కురిమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నూతన వైజ్ఞానిక ఆవిష్కరణలతో మానవుడి జీవన పయనం సుఖమయంగా మారింది అని తెలిపారు. మనిషి చంద్రలోకాన్ని జయించి ఇంద్రలోకంగా మార్చి ప్రపంచాన్ని అరచేతిలో బంధించాడని, సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ప్రగతి పథాన పురోగమిస్తూ మానవుడే నేడు మహనీయుడయ్యాడని వారు అన్నారు. దీనికంతటికీ కారణం ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే ఈ సందర్భంగా వారు తెలిపారు. రాళ్ల రాపిడితో నిప్పును పుట్టించిన దశ నుంచి ఈనాటి రాకెట్ యుగం వరకు మార్పులన్నీ వైజ్ఞానిక రంగం విజయాల ఫలితమే అని, ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్ సి వి రామన్ 'ఎఫెక్ట్' ఆవిష్కరించి నేటికి 95 వసంతాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకటరామన్ "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణను గుర్తు చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని వారు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం నాడు దేశవ్యాప్తంగా ఇతివృత్త ఆధారిత సైన్స్ కమ్యూనికేషన్ కార్యకలాపాలు నిర్వహించబడతాయని వారు అన్నారు. ఈ సంవత్సరం ఇతివృత్తం "వికసిత్ భారత్ కోసం సైన్స్, ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" ఇది కాక "రామన్ ఎఫెక్ట్" వంటి శాస్త్రీయ విజయాలను గౌరవించడం, యువ మనస్సులలో ఆవిష్కరణలను ప్రేరేపించడం ఈ దినోత్సవ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు చేసిన కాంతి వక్రీభవనం, మైక్రోస్కోప్, నీటి శుద్ధి యంత్రం, అగ్ని పర్వతం బాగా ఆకట్టుకున్నాయి. అనంతరం విజ్ఞాన ప్రదర్శనలో చక్కటి ప్రతిభ కనబరిచిన యువ శాస్త్రవేత్తలను పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, శ్రీనివాస్ నాయక్, అశోక్, వీరమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




# సైకిల్ పైనుంచి పడి వ్యక్తి మృతి.

అక్షర విజేత కొండపాక



సైకిల్ పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మర్పడగలో చోటుచేసుకుంది. త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మర్పడగ గ్రామానికి చెందిన గుడి కందుల బిక్షపతి (40) పెయింటింగ్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నిత్యవసర సరుకుల కోసం కిరణం షాప్ కి వెళ్లి తిరిగి వస్తుండగా బొంతల శ్రీనివాసరెడ్డి ఇంటి ముందర సైకిల్ అదుపుతప్పి కింద పడటంతో తలకు బలమైన రక్త గాయాలు అయినాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ లొ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. త్రీ టౌన్ పోలీసులు మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

# ఐరిస్ ది హై స్కూల్ విద్యాలయంలో ఘనంగా జాతీయ స్కెన్స్ దినోత్సవం





అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ స్కెన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమ్కెన సేవలకు గుర్తింపుగా నోబుల్ బహుమతి వచ్చింది. ఆయన గౌరవార్ధం ప్రతి ఏటా భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28వ తేదీని జాతీయస్కెన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ మురళీధర్ మాట్లాడుతూ జాతీయ స్కెన్స్ దినం యొక్క విశేషాన్ని పిల్లలకు చక్కగా వివరించారు. ప్రిన్సిపల్ బోడ అన్నసూయ మాట్లాడుతూ, ప్రతి దినం మనం టెక్నాలజీ తోనే జీవనం గడుపుతున్నామని టెక్నాలజీ లేనిదే మనం జీవించలేని పరిస్థితికి వచ్చామని, స్కెన్స్ అనేది మానవ జీవన పరిణామ క్రమంలో ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్నదో విద్యార్థులకు ఉదాహరణలతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ ఐరిస్ విద్యాలయ ప్రిన్సిపాల్ బోడ అన్నసూయ . మాట్లాడుతూ విద్యాలయంలో అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కొత్త ఆవిష్కరణకు అంకురార్పణ చేయాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చిన్న వయసు నుండే పరిసరాలను పరిశీలించాలని కొత్త ఆవిష్కరణకు పదును పెట్టాలని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు పరిశోధనా రంగంలోకి అడుగు పెట్టాలని వారు కోరారు. రామన్ కాలం నాటికి ఉన్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సివి రామన్ జీవిత విశేషాలను తెలిపే వీడియోను ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపాల్ నవ్య భారతి భరణి రాధిక సృజన అస్మా జ్యోతి శ్రీనివాస్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు జయప్రదం చేసారు.





# ఓ మహిళ నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్....

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి



దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఓ మహిళా ప్రయాణికురాలు తన విలువైన మొబైల్ ఫోన్ను మర్చిపోయి వెళ్లింది. బస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్ దశరథంకు మొబైల్ దొరికింది. జాగ్రత్తగా భద్రపరిచి విచారణ జరిపి బాధితురాలికి సెక్యూరిటీ గార్డ్ సమక్షంలో శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా బాధితురాలు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీ చాటిన కంట్రోలర్ను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

# ఉన్నత విలువల 'ఖని 'బాబు రాజేంద్ర ప్రసాద్

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం.

### -విద్యార్థులతో క్విజ్ పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో ఈరోజు జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణిత శాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్ర విభాగాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'సైన్స్ ఎగ్జిబిషన్, బాగా ఆకట్టుకుంది. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను సవివరంగా తెలియజేసి అందరిని ఆకట్టుకున్నారు. తరువాత వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న తేదీని పురస్కరించుకుని భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఏర్పాటు చేసిందని, అందువలన విద్యార్థులు అందరూ పరిశోధన పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణ చేయాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ప్రత్యేకంగా మహిళా విద్యార్థులకు గత నెల రోజులుగా కళాశాల విద్య కమిషనర్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును మహిళా విద్యార్థినులకు ప్రత్యేకంగా డెల్ కంపెనీ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణాకార్యక్రమం ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని, తాము నేర్చుకున్న కోర్సు వివరాలను, అనుభవాలను వివరించారు. కోర్స్ కోఆర్డినేటర్ సంజీవ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టిఎస్ కె సి కోఆర్డినేటర్ జి.హుదయరాజు సమన్వయకర్తగా వ్యవహరించగా, టి ఎస్ కే సి మెంటార్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సురేష్, అధ్యాపకులు డి.ఎస్ ఎస్.ఆర్.కృష్ణ, డాక్టర్ డివి రావు, డాక్టర్ సురేఖ, డాక్టర్ రచన, శ్రీకృష్ణ, డాక్టర్ వీరారెడ్డి, నరేందర్ రెడ్డి మరియు ఇతర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి

### -సూర్యాపేట జిల్లా టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దూలం నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే సెలబ్రేషన్స్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

టైలర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని పెన్షన్లు అందజేయాలని జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దూలం నగేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట వల్లభాపురం స్టేజ్ దగ్గర గండూరి గార్డెన్స్ లో జరిగిన టైలర్స్ డే సమావేశానికి కొత్త బస్టాండ్ దగ్గర నుండి ర్యాలీగా ఏర్పడి టైలర్స్ అందరూ 300 మంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దూలం నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి కంటి చూపు తగ్గిన వారికి పెన్షన్లు, నిరుపేద టైలర్లకు ఇండ్లు కావాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పేద టైలర్స్ కి ఆర్థిక సహాయం చేశారు. టైలర్స్ సభ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండపల్లి పాండురం గాచారి, గట్ల సిద్ధప్ప, తెంబరేణి వీరేశ్,,ప్రధాన కార్యదర్శి కర్నేఉపేందర్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పున్నం రమేష్ మేరెడ్డి, సత్యనారాయణ, మహిళా టైలర్స్ అధ్యక్షురాలు భువనగిరి చంద్రకళ, మేడిగ శ్రీనివాస్, చెకిలం రవి, ప్రసాద్, కత్తుల రవి,తెంబరేణి కృష్ణ , అంతటి రమేష్ గౌడ్, బిల్ల కేశవులు, నూతి అంజయ్య, కీర్తి వెంకటేశ్వర్లు జెల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.








### -జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

### -డిసిసి కార్యాలయంలో 62వ వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం:**

ఉన్నత విలువలు ప్రదర్శించి దేశ, విదేశీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్న గొప్ప యోధుడు బాబూ రాజేంద్రప్రసాద్ చిరస్మరణీయుడు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు కొనియాడారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి, ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు డాక్టర్ బాబురాజేంద్ర ప్రసాద్ 62 వ వర్ధంతి సందర్భంగా ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.ఈ. సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ భారతీయ రాజకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేరి, బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగినారని, జాతిపిత మహాత్మాగాంధీ మద్ధతుదారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం,1941 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని, భారతరాజ్యాంగ ముసాయిదా సంఘానికి అధ్యక్షత వహించారని, 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడి 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతిగా కొనసాగారని, వారు రాష్ట్రపతిగా పక్షపాత దోరని లేకుండా వ్యవహరించేందుకుగాను కాంగ్రెసు పార్టీ రాజకీయాలనుండి వైదొలగి కొత్త సాంప్రదాయాన్ని నెలకొల్పారని,భారతదేశపు అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేశారని కొనియాడారు, అటువంటి మహనీయులు చూపిన బాటలో నడవటమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా,సేవాదళ్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, చామకూరి వెంకటనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, ఆర్టిఏ మేంబర్ గజ్జెల్లి వెంకన్న, నగర ఓబీసీ , మైనారిటీ,స్ట్ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, శంకర్ నాయక్, భూక్యా సురేష్ నాయక్, ఆలే సాయికిరణ్, నూకారపు వెంకటేశ్వరరావు, మాజి ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,రజి భాయ్, ఫరీద్ ఖాద్రి,బలుసు లక్ష్మి ,భవాని,ఊరుకొండ చంద్రిక,యూసఫ్, జాకీర్, గోపాల్, బొమ్మ ఉదయ్, పర్వత శ్రీనివాస్, షేక్ పాషా, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూరి నాగరాజు,శేషరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.






## ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేకధన్యవాదాలు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







### -15 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేకధన్యవాదాలు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**అక్షర విజేత ఖమ్మం:ః-**

గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు, ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశీలన పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించాలి









**-ఎంఈఓ బచ్చలి సత్తయ్య**

అక్షర విజేత కొండపాక

ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం కోసం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రాథమిక స్థాయి నుంచి పెంపొందించాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో చిన్న కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే సందర్భంగా శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు శాస్త్ర విజ్ఞానంపై పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని దానిని అందుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పరిశీలన పరిశోధన శక్తిని పెంపొందించాలని సూచించారు. సులభమైన పద్ధతుల్లో సైన్స్ పై అవగాహన పెంపొందేలా చిన్న చిన్న ప్రయోగాలు విద్యార్థులకు అందించాలని తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారాయణ హై స్కూల్ ఘనంగా అంతర్జాతీయ స్కెన్స్ దినోత్సవం









**-డీజీఎం దోంతి రెడ్డి వెంకటరమణారెడ్డి**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ స్కెన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమ్కెన సేవలకు గుర్తింపుగా నోబుల్ బహుమతి వచ్చింది. ఆయన గౌరవార్థం ప్రతి ఏటా భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28వ తేదీని జాతీయస్కెన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం జి రమేష్ రెడ్డి ప్రిన్సిపల్ పుష్పలత మాట్లాడుతూ జాతీయ స్కెన్స్ దినం యొక్క విశేషాన్ని పిల్లలకు చక్కగా వివరించారు. ప్రతి దినం మనం టెక్నాలజీ తోనే జీవనం గడుపుతున్నామని టెక్నాలజీ లేనిదే మనం జీవించలేని పరిస్థితికి వచ్చామని, స్కెన్స్ అనేది మానవ జీవన పరిణామ క్రమంలో ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్నదో విద్యార్థులకు ఉదాహరణలతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ ప్రిన్సిపాల్ పి పుష్పలత మాట్లాడుతూ విద్యాలయంలో అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కొత్త ఆవిష్కరణకు అంకురార్పణ చేయాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చిన్న వయసు నుండే పరిసరాలను పరిశీలించాలని కొత్త ఆవిష్కరణకు పదును పెట్టాలని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు పరిశోధనా రంగంలోకి అడుగు పెట్టాలని వారు కోరారు. రామన్ కాలం నాటికి ఉన్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సివి రామన్ జీవిత విశేషాలను తెలిపే వీడియోను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపాల్ పి పుష్పలత ఈ కే వైస్-ప్రిన్సిపాల్ వైష్ణవి ట్రైని ప్రిన్సిపల్ శ్వేత ఏ డి నాగరాజు ఏవో రహీమ్ ఉద్దీన్ , ఉపాధ్యాయుల బృందం తల్లితండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం

అక్షర విజేత పెబ్బేర్

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని,పాఠశాలలోఫుడ్ ఫెస్టివల్మరియు సైన్స్ కు సంబంధించినటువంటి వివిధ పరికరాల ప్రదర్శన సైన్స్,నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ/విద్యార్థులు పాల్గొని ఊపిరితిత్తుల యొక్క నమూనా, గుండె యొక్క పని విధానము, కిడ్నీల వ్యవస్థ యొక్క పనితీరు, పర్యావరణం ఎలా వేడెక్కుతుంది, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రక్త పరీక్ష,బిపి చెకప్ మరియు శరీరంలో చక్కెర నిల్వల యొక్క స్థాయి వంటి వివిధ అంశాలలో విద్యార్థినీ/విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ ఆకృతలను ప్రదర్శించి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను, చూపరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అయినటువంటి బి. ప్రభావతి మేడం గారు, పాఠశాల యొక్క ముఖ్య సలహాదారులు అయినటువంటి ఎం వెంకటయ్య సార్ గారు పాల్గొని విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ ఆకృతులను చూసి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందినటువంటి సైన్స్ ఉపాధ్యాయులు నరేష్ చారి ఎంఏఅక్రమ్, సుమన శ్రీ, లక్ష్మీ మొదలగు ఉపాధ్యాయ బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.




## జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు పదవీ విరమణ శుభాకాంక్షలు...



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ ఉపాధ్యాయురాలు చిత్తనూరు పద్మజ స్కూలసిస్టెంట్ మరియు జెడ్ పి హెచ్ ఎస్ కొండమల్లేపల్లి ఉపాధ్యాయులు పాశం అశోక్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ సందర్భంగా పెన్షనర్స్ సంఘం దేవరకొండ బాధ్యులు కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ఆడిటర్స్ వనం బుచ్చయ్య, చెన్నయ్య, లోకేష్, మారం నారాయణ రెడ్డి, పెద్దన్న, మహ్మద్ అలీ,వీరయ్య, మౌలానా, గుమ్మడవల్లి కోటయ్య, సదానందం, చెరిపల్లి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెబకా మరియు వారి సిబ్బంది పాలుగోన్నారు.



## తూలేకలన్ లో ఏసిపి.రాజు అవగాహన సదస్సు

**-సైబర్ నేరాలకు గురైతే 1930 కాల్ చేయండి.**

**-అమ్మాయిలను వెదించిన చైన్ స్నాచింగ్ చేసిన 100 కు, షీ టీంకు సమాచారం ఇవ్వాలి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మండలం తూలేకలన్ (పెత్తుల్ల) గ్రామంలో యువతకు, మహిళలకు అన్ లైన్ గేమ్స్, డ్రగ్స్, గంజాయి, చైన్ స్నాచింగ్, అమ్మాయిలను మహిళలను పోకిరిలు ఏడిపించిన విషయాలపై శుక్రవారం ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రాజు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ అలవాటు పడకుండ ఉండాలి అని గంజాయి వల్ల అనేకమంది కుటుంబాలు రోడ్డు పాలు అయినాయి అని గంజాయికీ దూరంగా ఉండాలి అని అదేవిదంగా ఆన్ లైన్ గేమ్స్ వాళ్ళ డబ్బులు సంపాదించు కోవచ్చు అని యువత ఆన్ లైన్ గేమ్స్ వల్ల యువత లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఆన్ లైన్ గేమ్స్ వల్ల అప్పుల బాధలతో యువత ఆత్మ అత్యాలు చేసుకుంటున్నారు. యువత ఆన్ లైన్ గేమ్స్ బారిన పడకుండ తల్లీ తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంకా సైబర్ నేరాలు కూడా పెరిగాయాని బ్యాంకుల నుండి కానీ ఇంకా ఎక్కడి నుండైనా ఫోన్ చేసి ఓటీపీ లు చెప్పమని అడుగుతే చెప్పొద్దని సైబర్ నేరగాళ్ళు బ్యాంకు అకౌంట్ నుండి డబ్బులు కాళీ చేస్తే వెంటనే 1930 వెంటనే ఫోన్ చేసి చెప్పాలి. మహిళలను కాలేజి అమ్మాయిలను వెదించిన చైన్ స్నాచింగ్ చేసిన 100 కు, షీ టీంకు సమాచారం ఇవ్వాలి అని గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ జగదీష్వార్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాంటీస్సోరి ప్లే వే స్కూల్ లో విజయవంతంగా సైన్స్ ఫెస్ట్ మరియు ఫుడ్ ఫెస్ట్




,పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మాంటీస్సోరి ప్లే వే ఒలింపియాడ్ స్కూల్ లో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని,పాఠశాలలో" ఫుడ్ ఫెస్టివల్"మరియు "సైన్స్ కు సంబంధించినటువంటి వివిధ పరికరాల ప్రదర్శన"( %ంఏఅవఅఏవ ఖుఙఅతీ%)నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ/విద్యార్థులు పాల్గొని గుండె యొక్క పని విధానము, కిడ్నీల వ్యవస్థ యొక్క పనితీరు, పర్యావరణం ఎలా వేడెక్కుతుంది, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రక్త పరీక్ష,బిపి చెకప్ మరియు శరీరంలో చక్కెర నిల్వల యొక్క స్థాయి వంటి వివిధ అంశాలలో విద్యార్థినీ/విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ ఆకృతలను ప్రదర్శించి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను, చూపరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాంటీస్సోరి ప్లే వే %డ% ఒలింపియాడ్ పాఠశాల డైరెక్టర్ డి రాజేందర్ గౌడ్ గారు, పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాద్యాయులు, విద్యార్తిని,విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ ఆకృతులను చూసి అభినందించడం జరిగినది.

# నారాయణ హై స్కూల్ ఘనంగా అంతర్జాతీయ స్కెన్స్ దినోత్సవం







## - డీజీఎం దోంతి రెడ్డి వెంకటరమణారెడ్డి

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ స్కెన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమ్కెన సేవలకు గుర్తింపుగా నోబుల్ బహుమతి వచ్చింది. ఆయన గౌరవార్ధం ప్రతి ఏటా భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28వ తేదీని జాతీయస్కెన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం జి రమేష్ రెడ్డిప్రిన్సిపల్ పుష్పలత మాట్లాడుతూ జాతీయ స్కెన్స్ దినం యొక్క విశేషాన్ని పిల్లలకు చక్కగా వివరించారు. ప్రతి దినం మనం టెక్నాలజీ తోనే జీవనం గడుపుతున్నామని టెక్నాలజీ లేనిదే మనం జీవించలేని పరిస్థితికి వచ్చామని, స్కెన్స్ అనేది మానవ జీవన పరిణామ క్రమంలో ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్నదో విద్యార్థులకు ఉదాహరణలతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ ప్రిన్సిపాల్ పి పుష్పలత మాట్లాడుతూ విద్యాలయంలో అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కొత్త ఆవిష్కరణకు అంకురార్పణ చేయాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చిన్న వయసు నుండే పరిసరాలను పరిశీలించాలని కొత్త ఆవిష్కరణకు పదును పెట్టాలని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు పరిశోధనా రంగంలోకి అడుగు పెట్టాలని వారు కోరారు. రామన్ కాలం నాటికి ఉన్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సివి రామన్ జీవిత విశేషాలను తెలిపే వీడియోను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపాల్ పి పుష్పలత ఈ కే వైస్-ప్రిన్సిపాల్ వైష్ణవి ట్రైని ప్రిన్సిపల్ శ్వేత ఏ డి నాగరాజు ఏవో రహీమ్ ఉద్దీన్ , ఉపాధ్యాయుల బృందం తల్లితండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# కేజీబీవి లో ఘనంగా సైన్స్ డే దినోత్సవ వేడుకలు



అక్షర విజేత ఎర్రుపాలెం: జాతీయ సైన్స్ డే దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అధికారి సరిత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎస్ ఓ సరిత మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త అయిన సి.వి రమణ కాంతి పరిక్షేపనం మీద జరిపిన ప్రయోగాన్ని గాను నోబెల్ బహుమతి పొందారని ఆ సందర్భంగా ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ డే దినోత్సవం జరుపుతారని ఆమె తెలిపారు. అనంతరం ఆరో తరగతి, తొమ్మిదో తరగతి విద్యార్థులు గాలి, నీటి బరువు ధర్మకోల్ సీటుపై సైన్స్ యొక్క ప్రాముఖ్యతను శాస్త్రీయ దృక్పథాన్ని ఏ విధంగా కలిగి ఉండాలో అనే అంశాన్ని ప్రదర్శించారు. నిత్యజీవితంలో సైన్స్ ఎవరు కూడా ఇస్మరించరాదాన్ని దాని యడల ఆసక్తిని కలిగి ప్రత్యేక శ్రద్ధతో పరిస్తే భయపడాల్సిన అవసరం లేదని ఆ రంగంలో తమ ప్రతిభను మెరుగుపర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్లు అనిత, సులోచన, కవిత ,రమాదేవి, జయంతి, రేణుక ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి
## ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు

అక్షర విజేత వీపనగండ్ల: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొని వర్గీకరణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి పరశురాము మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో మార్చి 1వ తేదీన మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ ఉప కులాల వర్గీకరణ శాతం కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చాలామంది తమ ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల శాతాన్ని ఆమోదించుకోవడం రాష్ట్ర



ప్రభుత్వాలకు అధికారం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలని, భవిష్యత్ తరాలకు రాజకీయంగా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో న్యాయంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండారు విష్ణు, ఎమ్మెస్ జిల్లా నాయకులు తప్పేట ప్రవీణ్ మాదిగ, మీసాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి గర్భవతిని చేసిన ఓ వ్యక్తి పై కేసు నమోదు



అక్షర విజేత తిరుమలాయపాలెం

స్థానిక గ్రామానికి చెందిన కొమ్ము శ్రావణి ని పెళ్లి చేసుకుంటానని చెప్పి నమ్మించి గర్భవతిని చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన మండలం లో జరిగింది. వివరాల్లోకి వెళితే స్థానిక గ్రామనికి చెందిన కొమ్ము శ్రావణి కి గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం అయినది. వివాహమైన 16 రోజులకే తన భర్త వేరే మహిళతో వెళ్ళిపోవడంతో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నది. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన తన మేనత్త కొడుకైనా చిర్రా మహేష్ తమ ఇంటికి వస్తూ పోతూ ఉండేవాడని,నువ్వంటే ఇష్టమని,నిన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నన్ను శారీరకంగా వాడుకొని గర్భవతిని చేసి, పాప పుట్టిన తర్వాత ముఖము చాటేసాడని బాధితురాలు తెలిపింది. నీకు నాకు ఎటువంటి సంబంధం లేదని, ఆ పాప నాకు పుట్టలేదని చెబుతున్నాడని ఆమె తెలిపింది. మూడు నెలల పాపను తీసుకుని మహేష్ ఇంటికి వెళ్ళగా, మహేష్, అతని తల్లిదండ్రులు, చెల్లెలు అందరూ కలిసి నువ్వు మా ఇంటికి రావద్దు.వస్తే నిన్ను చంపుతామని బెదిరించచాడని బాధితురాలు తెలిపింది. నన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన చిర్రా మహేష్ అతని కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్య తీసుకుని నాకు న్యాయం చేయలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. వారిపై కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా పాటించాలి




## - జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ

అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల పరిధిలోని వీపనగండ్ల తూముకుంట గ్రామాలలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిక్షయ్ శివిర్ వందరోజుల వ్యాధి నివారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధులు గుర్తించడానికి తెమడ, ఎక్స్ రే, రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టిబి వ్యాధి పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు ఆస్పత్రి సిబ్బంది మందులు పంపిణీ చేయాలని తెలిపారు.వ్యాధిగ్రస్తులకు చెయ్య టీబీ పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా సలహాలు ఇవ్వాలని తెలిపారు. రోగులు వైద్యుల సలహాలను ఆసుపత్రి సిబ్బంది సలహాలను తప్పకుండా పాటించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు కవిత, ఆరోగ్య ఎడ్యుకేటర్ కేశవులు, జహంగీర్, ఏఎన్ఎం రామచంద్రమ్మ, భారతి, రాజేశ్వరి, వెన్నెల, టీబీ అవగాహన జట్టు సభ్యులు ప్రవీణ్, రత్నం, ధర్మ, గోవిందు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకర్ల త్రైమాషిక సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , మంత్రి తుమ్మల నాగేశ్వరావు

## రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకం






అక్షర విజేత ఖమ్మం : వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ , ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచించాలని పలు సూచనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి 6,000 కోట్లు. మార్చి 2న వనపర్తిలో సీఎం ప్రారంభిస్తారు.గత పదేళ్లు పాలించిన వారు సంక్షేమ రంగాన్ని పక్కన పడేశారు.. మేం ప్రాధాన్యత రంగంగా భావిస్తున్నాం.దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి. పెట్టుబడులకు బ్యాంకర్లు సహకరించాలి.రాష్ట్రంలో పెట్టుబడుదారులకు అవసరమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తు, శాంతిభద్రతలు మంచి వాతావరణం కల్పిస్తున్నాం. ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాము. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా ప్రయాణించాలి. బ్యాంకర్లు అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి.

# శ్రీ చైతన్య ఆర్ జె సి బ్రాంచ్ నందు అంబరాన్ని తాకిన నేషనల్ సైన్స్ డే వేడుకలు'





అక్షర విజేత ఖమ్మం:- ఖమ్మం నగరంలో స్థానిక ట్రంకు రోడ్డు నందు ఆర్ జె సి హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నయాబజార్ హైస్కూల్లో పనిచేస్తున్నటువంటి గణిత ఉపాధ్యాయులు శ్రీ రామన్ మరియు మాధవరావు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ తరగతులకు చెందిన బాల బాలికలందరూ తమ స్వహస్తాలతో చేసినటువంటి వర్కింగ్ మోడల్ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఫిజికల్ సైన్స్ కెమిస్ట్రీ బయాలజికల్ సైన్స్ ప్రాజెక్టులతోపాటు సోషల్ స్టడీస్ కు సంబంధించిన ప్రాజెక్టులు కూడా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క తల్లిదండ్రులు మరియు వారి చుట్టుపక్కల వారు కూడా పాల్గొని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ రామన్ మాట్లాడుతూ పిల్లలు ఎంతో కష్టపడి వర్కింగ్ మోడల్స్ ని తయారు చేశారని ముఖ్యంగా వారి యొక్క ప్రజెంటేషన్ చాలా బాగుందని ఈ కార్యక్రమం నిర్వహించిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మునుగోటి రవి మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పుడు నుంచి సైన్సు యందు ఆసక్తి పెంచుకోవాలని ప్రతి ఒక్క విషయాన్ని సైంటిఫిక్ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీ హర్ష రాజు మాట్లాడుతూ పిల్లలందరూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని వారి భవిష్యత్తులో మంచి సైంటిస్టులుగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య ,డిజిఎం చేతన్ , హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు ,ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి , ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి , ప్రైమరీ ఇన్చార్జి మనీ మేడం ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ స్వాతి మేడం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షైన్ స్కూల్ లో ఘనంగా సైన్స్ డే కార్యక్రమం.



**అక్షర విజేత బోనకల్ :** మండల కేంద్రం లోని షైన్ హైస్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ను (సైన్స్ డే ) ను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో అనేక అంశాలను ప్రదర్శించారు. సైన్స్, ఇంజనీరింగ్, పర్యావరణం, వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రదర్శనలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పాషా మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ లు విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, సృజనాత్మకత ను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్దులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు అనేక వైజ్ఞానిక, సాంకేతిక అంశాలను సందేశాత్మక అంశాలను ప్రదర్శనలో వుంచారని, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ మద్రు హనుమంత రావు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ లు విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, సృజనాత్మకత ను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్దులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు అనేక వైజ్ఞానిక, సాంకేతిక అంశాలను సందేశాత్మక అంశాలను ప్రదర్శనలో వుంచారని, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభన మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయండి

## -లబ్ధిదారుల వివరాలు గ్రామాల్లో ప్రదర్శించండి

## -ఆర్థిక, వ్యవసాయ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం



**అక్షర విజేత** ఖమ్మం రైతు భరోసా పథకంలో భాగంగా మూడు ఎకరాల వరకు లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయండి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం ఉదయం ప్రజాభవన్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతుల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల పేర్లు అందరికీ కనిపించేలా, గ్రామాల ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాతృమూర్తి శశికళ చే వేముల గ్రామంలో బండలాగుడు కార్యక్రమం ప్రారంభోత్సవం.



**అక్షర విజేత: మిడ్జిల్ :** మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో శ్రీ ఆంజనేయ శివపార్వతుల29వ వార్షికోత్సవ సందర్భంగా బండలాగుడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాతృమూర్తి శశికళ చే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాదేపల్లి జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి స్థానిక దేవాలయ కమిటీ చైర్మన్ విశ్వనాథ చారి గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య మాజీఎంపిటిసి యశోద పాండు రాస మల్ల చెన్నయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమానికి సహకరించి పోటీలలో పాల్గొన్న విజేతలకు మొదటి బహుమతి వడ్డేమాన్ సుధాకర్ రెడ్డి రెండో బహుమతి వెంకటస్వామి మూడో బహుమతి శివకుమార్ నాయుడు నాలుగో బహుమతి డీలర్ శ్రీరాములు ఐదవ బహుమతి మౌనిక పోటీలలో పాల్గొని మండల గ్రామ ముఖ్య నాయకులచే బహుమతులను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ను గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించినారు. కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి బంధువులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిన మోడి సర్కార్

**మత్స్య కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ.**

**చెరువులు కుంటల్లో ప్రభుత్వం బోర్లు వేయించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాలి.**

**మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ డిమాండ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం ఇబ్రహీంపట్నం సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మత్స్య కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ మత్స్యకారులకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందని విమర్శించారు. ఒక విధంగా మత్స్యకారును పూర్తిగా విస్మరించిందన్నారు. మత్స్యకారులతో పాటు పేద ప్రజలకు కూడా ఉపయోగపడని బడ్జెట్ అన్నారు. ఇది కేవలం కార్పోరేట్లను దృష్టిలో పెట్టుకుని కేటాయించిన బడ్జెట్ అని విమర్శించారు. మత్స్యకారుల జీవన స్థితిగతులు ఇప్పటికే చాలా దుర్భరంగా ఉన్నాయని ఈ మోడి పాలనలో మరింత పేదరికంలో మత్స్యకారులు నెట్టేయిబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్య సంపదపై ఆదారపడి జీవిస్తున్న మత్స్యకారులకు జలవనరులల్లో ఉన్న మత్స్య సంపద ప్రకృతి వైపరీత్యాలు కాలుష్యం వల్ల చనిపోతే ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని దీంతో మత్స్యకారులు తీవ్రమైన నష్టాలు చవి చూస్తున్నరన్నారు. దానికి కోసం ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పించన్లు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి దేశ వ్యాప్తంగా డిల్లీ నుండి గల్లిలో ఉన్న మత్స్యకారుల బస్తిలలో, చేపల మార్కెట్లలో సంతకాల సేకరణ చేయించి కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తామని చెప్పారు. అధే విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో ప్రకటించే బడ్జెట్ లో మత్స్యకారుల అభివృద్ధి కోసం 5 వెల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని చెరువులు కుంటలు ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో ఎండుతున్నాయని లక్షల రూపాయలు వెచ్చించి మత్స్యకారులు చెరువులు, కుంటలలో వేసినరని చేతి వచ్చిన చేపలు మృతి చేందుతున్నాయి అన్నారు. చెరువులు, కుంటల్లో ప్రభుత్వం బోర్లు వేయించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాలన్నారు. ఈ వేసవికాలంలో చెరువులు కుంటల్లో ఉన్న కంపచెట్లను కొట్టించాలని, పూడికతీతలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్యకార సోసైటిలు చేయించిదని కానీ వాటి బాగోగులు చూడడములో అప్పటి ఇప్పటి రెండు ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెవడానికి గ్రామ స్థాయి నుండి పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహ్మ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, మంచాల మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య, మత్స్య మహిళా జిల్లా కో కన్వీనర్ నీరటి అనురాధ, అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి కావాలి రాములు, జిల్లా నాయకులు జె.నగేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం తక్షణ సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**అక్షర విజేత:అచ్చంపేట** పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని టెన్త్‌లో సాధించే మార్కులు,సబ్జెక్ట్ నైపుణ్యాలు భవితకు పునాదిగా నిలుస్తాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్ అన్నారు.శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా లోని అమ్రాబాద్, పదర,వంగూర్,చారకొండ మండలాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను అందజేశారు. సందర్భంగా అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులుతమ స్వశక్తితో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించేలా సన్నద్ధం కావాలని విద్యార్థుల్లో వారి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటే వారు మరింత ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు పదవ తరగతిపరీక్షల భయం పోవాలంటే విద్యార్థులు పక్కా ప్రణాళికతో సాధన చేయాలి అని మానసిక,శారీరకంగా దృఢంగా ఉంటేనే విద్యార్థులు ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ పాటిస్తూ కృషి, పట్టుదలతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అవకాశాలను,సమయాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరం గా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు.విద్యార్థులు అందరూ కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన



పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవునికి సపయపడుతుందని ప్రశ్నించే తత్వం అందరిలో ఉండాలని అందరి కోసమే రూపొందించబడిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్,రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్, ఉప్పునుంతల యుటిఎఫ్ మండలాధ్యక్షులు మీసాల మల్లికార్జున్ చారకొండ మండల విద్యాధికారి ఆర్.ఝాన్సీరాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహదేవ్,బుచ్చిబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దశరథ,మల్లయ్య, మోతీలాల్,సాయి రమేష్, దేవి,మోతీలాల్,భానుప్రియ, మల్లికంభ,ప్రసాద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సంత్ సేవాలాల్ మార్గము సేవా మార్గమే-

**మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి.**

**సంత్ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రములో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వర్యులు సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ములుగు జిల్లా కేంద్రములో సంత్ సేవా లాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేపించి, త్వరలోనే పనులు ప్రారంభించడం జరిగిందని అదే కమ్యూనిటి హాల్ ఇలా అన్ని విధులుగా అభివృద్ధి చేసుకుందామని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286 వ జయంతి ఉత్సవాలకు 2 కోట్లు కేటాయించడం జరిగిందని సేవాలాల్ ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకంతో వారి ఆశయాలని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పని చేయాలి రేపటి తరానికి సేవాలాల్ సేవలను అందించాలి చరిత్ర లేనిది వర్తమానం లేదు.. నేడు లేనిది రేపు లేదు చరిత్ర పునాదుల మీదే మన జాతి నిర్మిత మవుతుందని, సేవాలాల్ ఇచ్చిన శాంతి బోధనలు, సమానత్వం, అహింస స్ఫూర్తితో ముందుకు నడవాలని వారు చూపిన సమాజ శాంతి కోసం బంజారాలు పనిచేయాలని బంజారాలను సంచార జీవితమ నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని,బంజారాల స్థిర నివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని ఆ మహనీయుడి ఆశయాలను భవిష్య తరాలకు అందించడమే ఆయనకిచ్చే నివాళని అన్నారు. పశ్చాత్య సంస్కృతి వెంటపడకుండా.. మనం మూలాలు మరవద్దు ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను మర్చిపోవద్దు మూలాలు పోతే అస్తిత్వం దెబ్బతింటుంది అప్పుడు హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉండదు మన జాతి గురించి మనం సగర్వంగా చెప్పుకోవాలి ఆస్తులు హెూదాలు కాదు..ఫ్రెండ్లీగా, ఎంత శాంతితో, ఎంత సోదర భవంతో బతుకుతున్నాం అన్నదే ముఖ్యంఐటీడీఏలు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ గత సంవత్సరం గతంలో సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 17వేల కోట్ల ను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిందనీ,అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానో త్ రవి చందర్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నవభారత్ హై స్కూల్ నందు నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శించారు







**అక్షర విజేత అలంపూర్/ అయిజ**

అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల నవభారత్ హై స్కూల్ నందు సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు ఇందులో భాగంగా అకాడమీ డైరెక్ట్ అయినటువంటి కే.నరసింహులు మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సర్.సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు 1999 సంవత్సరం నుంచి 2025 వరకు జాతీయ సైన్స్ థీమ్స్ ను వర్ణించారు 1999 సంవత్సరం థీమ్ మన మారుతున్న భూమి2000 సంవత్సరం ఇతివృత్తం ప్రాథమిక శాస్త్రంలో ఆసక్తిని పునఃసృష్టించడం 2001 సంవత్సరం థీమ్ సైన్స్ ఎడ్యుకేషన్ కోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 2002 సంవత్సరం థీమ్ వ్యర్థాల నుండి సంపద 2003 సంవత్సరం ఇతివృత్తం 50సంవత్సరాల డి.ఎన్.ఏ.25 సంవత్సరాల ఐ.వి.ఎఫ్.జీవిత బ్లూ ప్రింట్ 2004 సంవత్సరం ఇతివృత్తం సమాజంలో శాస్త్రీయ అవగాహనను ప్రోత్సహించడం 2005 సంవత్సరం థీమ్ భౌతిక శాస్త్రాన్ని జరుపుకోవడం 2006 సంవత్సరం ఇతివృత్తం మన భవిష్యత్తు కోసం ప్రకృతిని పెంపొందించుకోండి 2007 సంవత్సరం థీమ్ ప్రతి చుక్కకు మరిన్ని పంటలు2008 సంవత్సరం థీమ్ భూమిని అర్థం చేసుకోవడం 2009 సంవత్సరం ఇతివృత్తం విస్తరిస్తున్న సైన్స్ క్షితిజాలు 2010 సంవత్సరం థీమ్ సుస్థిర అభివృద్ధి కోసం లింగ సమానత్వం సైన్స్ టెక్నాలజీ 2011 సంవత్సరం థీమ్ రోజువారీ జీవితంలో రసాయన శాస్త్రం 2012 సంవత్సరం ఇతివృత్తం క్లీన్ ఎనర్జీ ఆప్షన్స్ అండ్ న్యూక్లియర్ సేఫ్టీ 2013సంవత్సరం థీమ్ జన్యుపరంగా మార్పు చెందిన పంటలు మరియు ఆహార భద్రత 2014 సంవత్సరం థీమ్ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం 2015 సంవత్సరం థీమ్ జాతి నిర్మాణం కోసం సైన్స్ 2016 సంవత్సరం ఇతివృత్తం దేశాభివృద్ధికి శాస్త్రీయ సమస్యలు 2017 సంవత్సరం థీమ్ విశిష్ట సామర్థ్యం ఉన్న వ్యక్తుల కోసం సైన్స్ మరియు టెక్నాలజీ 2018 సంవత్సరం థీమ్ స్థిరమైన భవిష్యత్తు కోసం సైన్స్ మరియు టెక్నాలజీ 2019 సంవత్సరం థీమ్ ప్రజల కోసం సైన్స్, మరియు సైన్స్ కోసం ప్రజలు 2020 సంవత్సరం థీమ్ "సైన్స్‌లో మహిళలు 2021 సంవత్సరం ఇతివృత్తం ఎస్.టి.ఐ.భవిష్యత్తు విద్య నైపుణ్యాలు మరియు పనిపై ప్రభావం 2022 సంవత్సరం థీమ్ సుస్థిర భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతిక రంగంలో సమగ్ర విధానం ఫిబ్రవరి 28.2023న జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క థీమ్ గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్బీయింగ్ 2024 సంవత్సరం ఇతివృత్తం విక్షిత్ భారత్ కోసం స్వదేశీ సాంకేతికతలు 2025 ఫిబ్రవరి 28న జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క థీమ్ విక్షిత్ భారత్ కోసం సైన్స్ ఇన్నోవేషన్‌లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం ఇలా ప్రతి ఒక్కటి కూడా వివరిస్తూ పిల్లలకు విద్యార్థులు సైన్స్ రంగంలో ముందుండాలని కొనియాడారు ఇందులో భాగంగా స్కూల్ కరస్పాండెంట్ అండ్ హెచ్.ఎం.అయినటువంటి ధీ.ఛాయాదేవి మరియు సైన్స్ టీచర్స్ చైతన్య రామకృష్ణ శేఖర్ రేష్మ ప్రకాష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పిండిప్రోలు లో చలివేంద్రం ప్రారంభం.



**అక్షర విజేత తిరుమలాయపాలెం** వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని ఎంపీడీవో సిలార్ సాహెబ్ అన్నారు.గత వారం రోజుల నుండి ఎండలు పెరగడం తో శక్రవారం పిండిప్రోలు లో చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడ%శీ% చాలా సంతోషం అని ఆయన అన్నారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పాదాచారులు, నిత్యం రద్దీ ఉంటుందని వారంతపు సంతకు ప్రజలు వస్తుంటారని అయన తెలిపారు.వివిధ పనుల నిమిత్తం వచ్చే పోయే వారి కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎంపీడివో అన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీడీవో అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రజలు రద్దీ గా ఉండి కూడలి ప్రాంతం లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప%శీ%చాయతీ కార్యదర్శులకు ఎంపిడివో సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి కార్యదర్శి మహేందర్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమ ఎంపీపీ పై చర్యలు తీసుకోవాలి.

## - భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి.

## - సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్



జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్ డిమాండ్ చేశారు. శు క్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మకూర్ బాబా కాలనీలో టీఎన్జీవో భవనం పక్కన బంగారు శ్రీనివాసులు అనే వ్యక్తి 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులను నిర్మిస్తున్నారన్నారు. షాపుల నిర్మాణాన్ని ఆపాలని, ఆక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు సిపిఐ నేతలు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. షాపుల నిర్మాణం చేస్తూనే ఉన్నారన్నారు. ఆక్రమణ నుంచి రోడ్డును విడిపించాలని, షాపుల నిర్మాణం ఆపాలని రెండు రోజులుగా ఆత్మకూర్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్న అధికారుల నుంచి స్పందన లేదన్నారు. బాధ్యులైన మున్సిపల్ కమిషనర్, టిపిఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆక్రమించిన వ్యక్తి పై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి లో క్రీడా ప్రాంగణం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేసి, స్థలంలోని చెట్లను నరికి వేశారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసిన ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన పాలకులు ఆక్రమణదారులకు మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రైవేటు వెంచర్లలో 10 శాతం భూమిని గుడి బడి ఆఫీసు తదితర వాటికోసం ఖాళీగా ఉంచుతారని,అలాంటి భూములను కూడా జిల్లాలో పలుచోట్ల కబ్జా చేశారని చర్యలు లేవన్నారు. జిల్లావ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించాలని, వారి చెరనుంచి నుంచి ఆ భూములను విడిపించాలని, ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చిన్న కుర్మయ్య, పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**- టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించడానికి వినతి పత్రం అందజేత..**





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు టి.ఎస్.జే.యు ఇస్తున్నటువంటి 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం ఆ సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారనీ ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.

టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్రా ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి, అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్, మీడియా ఇంచార్జి నన్నాపురజ్ రవిరాజ్, ఈసీ మెంబర్లు పండిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోజ్,గట్ల శ్రీనివాస్,దూది గణేష్, సభ్యులు మద్దెనపల్లి నాగేష్, బెజ్జరాపు శ్రీకాంత్, దగ్గుల అశోక్, బెజ్జరాపు శ్రీనివాస్, చౌక్కాల రవీందర్, సుద్దాల హరీష్, వెంకటరమణ, గుండవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "సూర్యాపేట శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే.

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సునిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు విద్యతో పాటు సైన్స్ డే విభిన్న ఆలోచనలతో రకరకాల సైన్స్ ప్రయోగాలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూడటానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు వారి స్నేహితులు పోటిపడ్డారు.ఈ కార్యక్రమంలోని విద్యార్థుల ప్రయోగాలు చూపరులను ఆకట్టుకోని, ఆలోచించేలా చేశాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చిన డీ జీ ఎం సుధాకర్ ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులలో ఉన్న ఉన్నత ఆలోచనలను, సృజనాత్మకతతో విభిన్నంగా వ్యక్తపరచడానికి సైన్స్ ఎక్స్ పో మంచి అవకాశం అని, ప్రతి విద్యార్థి కూడా ఇష్టంతో కష్టపడి ఉన్నత స్థాయిని చేరి తల్లిదండ్రులకు,గురువులకు, మంచి పేరు తెచ్చి ఆదర్శంగా ఉండాలని చెప్పారు.అందరిని ఆకట్టుకోని, ఉత్తమ ప్రయోగాలు చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ ఆర్ ఐ సుజిత ,జోనల్ కో ఆర్డినేటర్ నాగేంద్ర డీన్ నాగమల్లేశ్వరరావు, ఐ. పి. యల్. ఇన్ ఛార్జ్ నాగేశ్వరావు, సి. బ్యాచ్ ఇన్ ఛార్జ్ మంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# నిరుపేదలకు అండగా ముదిగొండ ముస్లిం ఐక్య సంఘుయి

**- ఆర్థిక సాయం అందజేసిన మధిర నియోజకవర్గం ముస్లిం ఐక్య సంఘం ఆర్గనైజర్ సలహాదారుడు మహ్మద్ అజ్గర్.**



**అక్షర విజేత ముదిగొండ:-** ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ సభ్యుల సలహా ప్రకారం శుక్రవారం గంధసిరి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ షేక్ పకీర్ బి భర్త షేక్ దర్గా సాహెబ్ (లేటు) ఈ మధ్యకాలంలో తన కుమారుడు ఆకస్మికంగా మరణించడం జరిగింది కొన్ని రోజులకే తన భర్తను కూడా కోల్పోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ముస్లిం ఐక్య సంఘం నిరుపేద మహిళా కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం గా 5,520 /-రూపాయలు మరియు 25 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబానికి మధిర నియోజకవర్గం ముస్లిం ఐక్య సంఘం ఆర్గనైజర్ సలహాదారుడు మహ్మద్ అజ్గర్ చేతుల మీదుగా శుక్రవారం అందించటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ముదిగొండ అధ్యక్షుడు షేక్ మహబూబ్, ఉపాధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రహమాన్, జనరల్ సెక్రెటరీ షేక్ తాజుద్దీన్ బాబా, సెక్రెటరీ షేక్ సలావుద్దీన్, కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, సయ్యద్ సత్తార్మియా, సయ్యద్ నాగులమీరా, షేక్ పాషా మరియు గంధసిరి గ్రామానికి చెందిన ఇమామ్ షేక్ డాక్టర్, హుస్సేన్ సాహెబ్, మాజీ సదర్ షేక్ సిద్ది భాషా మరియు షేక్ నవాబు, షేక్ నసీరుద్దీన్ షేక్, సిద్ధా షేక్ యాకూబ్, మహ్మద్ అహ్మద్ పాషా , మహ్మద్ నజీర్ తదితరులు వివిధ సభ్యులు పాల్గొనడం

## సమస్యల పరిష్కారానికి కమ్యూనిజమే మార్గం...!

### సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. నపర్తి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం) వనపర్తి జిల్లా విస్తృత సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 28న కామ్రేడ్ బాల్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని పెట్టుబడి దారి విధానానికి విసిగిపోయి ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానంలో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం అని రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజుల రాబోతున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి, పెట్టుబడిదారీ విధానానికి కొమ్ము కాసే నాయకులపై ప్రజలు విసిగి పోతున్నారన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు.

## స్కూటీని ఢీ కొట్టిన లారీ తండ్రీ, కొడుకు మృతి

అక్షర విజేత, తాండూరు



తాండూరు మండలంలోని ఘటన లారీని డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా నడపడంతో స్కూటీని డి కొట్టింది ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులు. అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ సంఘటన శుక్రవారం తాండూరు మండలం చెంగోల్ గ్రామ సమీపంలో బైపాస్ రోడ్డులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి%ౌ% తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన ఈడిగి నర్సింలు(35) వంటి పనిచేస్తూ ఓ కిరణాషాపు నిర్వహిస్తున్నాడు.అయితే తండ్రి గోపయ్య అనారోగ్యానికి గురికావడంతో శుక్రవారం తాండూరులోని ఆసుపత్రిలో చూపించుకుని తిరిగి బయల్దేరాడు. తండ్రి గోపయ్యను ఇంట్లో దించేందుకు ఇద్దరు కలిసి స్కూటీపై వెళుతున్నాడు. చెంగోల్ సమీపంలోని బై పాస్ రోడ్డు సమీపంలో ఓ లారీ(టీఎస్34 టీబీ0118) వేగంగా వచ్చి వారి స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింలు స్కూటీ పైనుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. గోపయ్యకు గాయాలు అయ్యాయి.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. 108 సహాయంతో నర్సింలు మృతదేహాన్ని, తండ్రి గోపయ్యను తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. నర్సింలు మృతదేహాన్ని మార్చురికి తరలించారు. గోపయ్యను పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. మృతుడు నర్సింలుకు భార్య నర్మద, ఇద్దరు కుమారులు ఉన్నారు. నర్సింలు మృతితో కుటుంబీకుల రోధనలు మిన్నంటాయి. ప్రమాదానికి కారణం లారీ అతివేగంతో పాటు రాంగ్ రూట్‌లో వచ్చినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## గురుకులంలో ఘనంగ జాతీయ సైన్స్ ధీనోత్సవం



అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సైన్స్ దినోత్సవం సందర్భంగా గిరిజన గురుకుల పాఠశాల లో జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం గా జరిగింది.. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రయోగం ఒక అద్భుతం పరిశోధకుల ప్రయోగాల ఫలితమే.. నేడు మన%శీ% అనుభవిస్తున్న జీవితం మరియు నిత్య అవసరాలు అని చెప్పారు.సైన్స్ గొప్పతనాన్ని ఒడ్డెన్న పాట రూపం లో పాడి వినిపించారు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ యోగేష్.. విజయ్ సింగ్ మాట్లాడుతూ నేటి పౌరులే రేపటి పరిశోధకులు గా ఎదగాలని విద్యార్థుల్ని ఆశీర్వదించారు .ఉపాధ్యాయులు విజయ్ సింగ్ ఒడ్డెన్న. సందీప్. సుజాత. వినోద్. రాజు. మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి:: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







అక్షర విజేత ములుగు ప్రతినిధి: సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 286 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ 18 వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగ మిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీ యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడు తుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషము కట్టు బొట్టు మన యొక్క సాంప్ర దాయాలు మన యొక్క పద్ధతులు కూడా కాపాడు కుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడి గా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మననుండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్ర దాయాలను కాపాడుకోవాలని అన్నారు. మాజీ గ్రంథాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ,బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా వుండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

### - జన సమీకరణ లో కాంగ్రెస్
### - పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 2 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు,శుక్రవారం ఆయన పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ దగ్గరుండి పర్యవేక్షించారు, భారీ జన సమీకరణకు సంబంధించి ఆయా మండలాల నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లకి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారు,అధికారులతో సమన్వయం చేస్తూ మొదటిసారి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలన్నారు,ముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం, ముఖ్యమంత్రి చిన్ననాటితనంలో అద్దెకిరాయి ఇంట్లో విద్యాభ్యాసన చేసిన అప్పటి ఇంటి యజమాని పార్వతమ్మ ఇంటి పరిశీలన, క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు, జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టే శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి ఎనుముల రేవంత్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు,కాంగ్రెస్ పార్టీ పట్ట నాయకులు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు ఉన్నారు,

## ఆదివాసి బిడ్డకు కర్ణాటకలో కళా మంజరి అవార్డు, అందుకున్న గ్రహీతను, సన్మానించిన మంత్రి సీతక్క



అక్షర విజేత ములుగు ప్రతినిధి: ములుగు జిల్లా, ములుగు మండలం, మారుమూల ఏజెన్సీ గ్రామమైన జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన ఈక, సుశీల, కుమారస్వామి, గార్ల పెద్ద కుమార్తె ఈక వినూత్న, ప్రస్తుతం బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 9వ తరగతి చదువుతూ ఉంది, తనకు చిన్నప్పటి నుంచి డాన్స్ పై మక్కువ ఉండటంతో వారి తల్లిదండ్రులు గమనించి ఐదు సంవత్సరముల నుండి కూచిపూడి భరతనాట్యం నేర్పిస్తూ ఉన్నారు, ప్రస్తుతం ములుగు పట్టణ కేంద్రంలో గల తపస్వి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ యందు శ్వేత మేడం వద్ద నాట్యం నేర్చుకుంటూ ఉంది. మొదటిసారిగా 2022 లో నిజామాబాదు యందు నాట్య కుసుమ పురస్కార్ అందుకున్నారు, హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన ప్రోగ్రాంలో నంది నాట్య పురస్కారం అందుకున్నారు. 2022 సంవత్సరంలో తిరుపతిలో జరిగిన కార్యక్రమం లో నాట్యరత్న పురస్కారం అందుకొని,2023 లో ప్రపంచ ప్రఖ్యాత గిన్ని స్ వరల్డ్ రికార్డ్ గ్రహీత సహస్ర మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ వారిచే రవీంద్ర భారతి లో స్వర్ణ నంది పురస్కార్ అందుకొని, గోవాలో జరిగే కాంపిటీషన్ కు వెళ్లారు. అక్కడ జరిగిన ప్రోగ్రాంలో సింగపూర్ కు సెలెక్ట్ కావడం జరిగింది. కానీ తల్లిదండ్రుల దగ్గర ఆర్థిక స్తోమత లేనందున పంపివ్వలేదు, ఈ నెలలో కర్ణాటకలో జరిగిన ప్రోగ్రాంలో నాట్య కళా మంజరి అవార్డు అందుకున్నారు.



ఈ కాంపిటేషన్లో దుబాయ్ కూడా సెలెక్ట్ కావడం సంతోషించారు కానీ, వారి వద్ద ఆర్థిక స్థోమత లేని పక్షంలో ఉన్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యులు సీతక్క కు తెలుపగా, తమ క్యాంపు కార్యాలయం ములుగు యందు సన్మానించి, ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పడం జరిగిందని, మంత్రి హామీ ఇవ్వగా వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు, పాప పట్టుదలతో ఎదగాలని తల్లిదండ్రుల కృషి చేస్తున్నారు, అలాగే కూచిపూడి నాట్య గురువు శ్వేత మేడం కృషితో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.

# కొండగట్టులో పలు వ్యాపారాల నిర్వహణకు టెండర్

## అధికారుల తీరు అయోమయం
## హెచ్చు పాటతో భక్తులకు తిప్పలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు దేవస్థానానికి సంబంధించి 1 వ తేదీ ఏప్రిల్ 2025 నుండి 31వ తేదీ మార్చి 2026 వరకు 13 రకాల పలు వ్యాపారాల నిర్వహణకు శుక్రవారం ఈ,సిల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించగా కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు హెచ్చు పాట 1 కోటి 50 లక్షలు, పూలు పండ్లు 40 లక్షలు,గాజులు మరియు ప్లాస్టిక్ ఆట వస్తువులు 32 లక్షలకు,పుట్నాలు పేలాలు 27 లక్షల 70 వేల హెచ్చు పాట దారులు దక్కించుకున్నారు.కొబ్బరికాయ ముక్కలు ఎరుకొనుటకు గత సంవత్సరం కంటే తక్కువ పాడినందున మళ్లీ తిరిగి టెండర్ నిర్వహిస్తామని తెలిపారు.మిగతా వ్యాపారాలకు సంబంధించి కొన్నింటికి షెడ్యూల్ నగదును పాటదారులు కొందరు చెల్లించకుండా వేలంలో పాల్గొనడానికి ఈవో శ్రీకాంత్ రావు అభ్యంతరం తెలపడంతో పాటుదారులు ప్రతి సంవత్సరం టెండర్లు ఇలాగే నిర్వహిస్తున్నారని ముందుగా అడిగితే షెడ్యూల్ నగదును చెల్లించేవారిమని అధికారులు చెప్పిన విధంగానే తాము చేశామని తెలపగా 8 వ్యాపారాలకు టెండర్ ను తాత్కాలికంగా వాయిదా వేసి పై అధికారులతో సంప్రదించిన వారి



ఆదేశానుసారంగా తర్వాత మళ్లీ టెండర్ నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

**అధికారుల తీరు టెండర్ దారుల అయోమయం**

టెండర్ల నిర్వహణలో అధికారులు కొన్ని వ్యాపారాల నిర్వహణకు షెడ్యూల్ నగదును తీసుకోవడం కొన్ని వ్యాపారాలకు అవసరం లేదని చెప్పడంతో టెండర్ దారులు కొందరు కొన్ని వ్యాపారులకు షెడ్యూల్ మొత్తాన్ని చెల్లించకుండా వేలంలో పాల్గొనడంతో ఈవో శ్రీకాంత్ రావు తప్పనిసరిగా షెడ్యూల్ అమౌంట్ ను చెల్లించాలని లేదంటే వేలంలో పాల్గొన రాదని తెలపడంతో టెండర్ దారులు తాము అధికారులు చెప్పినట్టే చేశామని తెలపడంతో పై అధికారులను సంప్రదించి మళ్లీ టెండర్లను నిర్వహిస్తామని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఈవో తెలిపారు.

**హెచ్చ్ పాటతో భక్తులకు తిప్పలు**

దేవస్థానంలోని పలు వ్యాపారాలకు శుక్రవారం అధికారులు టెండర్లు నిర్వహించారు,టెండర్ దారులు హెచ్చు పాటలతో వ్యాపారాలు దక్కించుకున్న వారు టెండర్ కోసం చెల్లించిన మొత్తం కంటే ఎక్కువ లాభాపేక్షతో భక్తుల వద్ద సాధారణ మార్కెట్లో ఉన్న రెట్ల కంటే రెండింతలు మూడింతలు భక్తుల నుండి వసూలు చేస్తున్నారు దీనివల్ల మనశ్శాంతి కోసం దేవాలయాలకు వస్తే జేబులు ఖాళీ అవుతున్నట్లుగా వాపోతున్నారు దీనిపై అధికారులు దృష్టి సారించి టెండర్ దారులు భక్తుల నుంచి అధిక రెట్లు వసూలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.

# పురుగుల మందు తాగి, చికిత్స పొందుతూ ఆర్టీసీ కండక్టర్ మృతి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా యాచారం గాండ్ల గూడ ఆర్టీసీ కండక్టర్ అంజయ్య పురుగుల మందు తాగి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తేదీ 27 ఫిబ్రవరి 2025 రోజు అంజాద సమయము 2 గంటలకు గాండ్లగూడ గ్రామానికి చెందిన కోరే అంజయ్య వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి ఆర్టీసీ కండక్టర్ ఇబ్రహీంపట్నం డిపో పనిచేస్తున్నారు. గడ్డి మందు తాగి పడిపోగా అతని భార్య నగరంలోని వెల్నెస్ హాస్పిటల్ వనస్థలిపురంలో చికిత్స కోసం అడ్మిట్ చేశారు. అయితే తేదీ 28 ఫిబ్రవరి 2025 న కోరే అంజయ్య మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించినారు. ఇట్టి దరఖాస్తుపై కేసు నమోదు చేయడం జరిగింది.

# సినిమా తరహాలో ఛేజింగ్

## సోలార్ బ్యాటరీ దొంగలను అరెస్ట్ చేసిన..ఎస్ఐ గోవర్ధన్






**అక్షరవిజేత ,నల్లబెల్లి :**నర్సంపేట నియోజకవర్గం పరిధిలో నల్లబెల్లి మండల ఎస్ఐ గోవర్ధన్ తన సిబ్బందితో ఉదయం ఏడు గంటల సమయంలో నల్లబెల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా %యా 24 నూ% 1395 నెంబర్ గల బజాజ్ ఆటో అదే సమయంలో మల్లంపల్లి వైపు వెళ్తుండగా పోలీసు వారిని చూసి ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు ఆ ఆటోను వదిలి పారిపోతుండ గాసినిమా రెంజ్ లో తన సిబ్బందితో చేసింగ్ చేసి పారిపోతున్న నలుగురినిఅరెస్ట్ చేసిన ఎస్ఐ గోవర్ధన్ వారిపై కేసులు నమోదు చేసి ఈ రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐ గోవర్దన్ వివరాలు వెల్లడిస్తూ...వీరు నలుగురు కూడా ఆటో డ్రైవర్లు భూక్యా నవీన్ తండ్రి యాకూబ్,(21) బందంవర తండా, కొంకపాక, పర్వతగిరి మండలం, అభిలాష్ తండ్రి రాజన్న,(27) తీగరాజుపల్లి, సంగెం మండలం, గూడూరు అరవింద్ తండ్రి రఘుపతి(22) తీగరాజుపల్లి, సంగెం మండలం, అల్లాడి దుర్గ స్వామి తండ్రి బిక్షపతి (24) నల్లబెల్లి మరియు నర్సంపేట మండలం లో వివిధ గ్రామాలలో సోలార్ లైట్లు సంబంధించిన పది బ్యాటరీలను దొంగిలించి ఆ పది సోలార్ బ్యాటరీలను %యా 24 నూ% 1395 నెంబర్ గల ఆటోలో వేసుకొని ములుగులో అమ్ముకుందామని వెళ్తుండగా నల్లబేల్లి ఎస్ఐ తన సిబ్బందితో పట్టుకున్నారు. వారి వద్ద నుండి 10 సోలార్ బ్యాటరీలను ఒక బజాజ్ ఆటో ను స్వాధీనం చేసుకున్నారు. విరిపై గతంలో దుగ్గిండి, నళ్ళబెల్లి,నర్సంపేట పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నట్టు విచారణలో వెల్లడైందని నలుగురునీ అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్ పంపించని ఎస్ఐ గోవర్దన్ తెలిపారు.

# ఎల్మకన్య గ్రామంలో సివిల్ రైట్స్ డే ప్రోగ్రాం

**అక్షర విజేత, తాండూరు**

తాండూర్ మండలంలోని ఎల్మకన్య గ్రామంలో సివిల్ రైట్స్ డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ తాసిల్దార్ , మాట్లాడుతూ ఎల్మకన్య గ్రామంలో పౌర హక్కులకు ఎవరు కూడా బంగం కలిగించరాదని. తాండూర్ తాసిల్దార్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ మండలంఎల్మకన్య గ్రామంలో పౌర హక్కులదినోత్సవం సందర్భంగా తాండూర్, వులెందర్ రికార్డు అసిస్టెంట్ తాసిల్దార్ కార్యాలయం తాండూర్ , గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ ఈ సందర్భంగా తాసిల్దార్ తార సింగ్ మాట్లాడుతూ కుల వివక్షత సూపర్ రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ ఎస్ సి డిపార్ట్మెంట్ గోవింద్ గ్రామ పంచాయతీ సెక్రటరీ సరిత బాబు జూనియర్ అసిస్టెంట్ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘలా నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు



# సమస్యల నిలయంలో కరెంటు జిల్లా పరిషత్ పాఠశాల

త్రాగునీటి ఎండడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో అందని గుడ్లు పట్టించుకునే ప్రధాన ఉపాధ్యాయులు నిర్వహకులు అక్షర విజేత, తాండూరు తాండూర్ మండలం కరెంటు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యని లేయంగా మారింది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు గాను 391 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఈ పాఠశాలలో 20 మంది ఉపాధ్యాయులు విద్యానందిస్తున్నారు మధ్యన భోజనంలో విద్యార్థులు తీవ్ర తాగునీటి ఎన్నటికీ ఎదుర్కొంటున్నారు. మరో పక్క మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు పేర్కొంటున్నారు. పౌష్టికాహారం లో గుడ్లు కూడా అందించడం లేదు ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు సక్రమంగా పట్టించకపోవడంతోని ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై ప్రధానోపాధ్యాయులు రమేష్ ను విచారణ కోరగా మిషన్ భగీరథ ద్వారా బ్యాంకులో నీటిని నింపి విద్యార్థులకు సరఫరా చేస్తున్నామన్నారు మధ్యాహ్న భోజనంలో విషయంలో గుడ్లు అందించడం లేదని బార్ ఫ్ల వస్తుందని గుడ్లు ఏజెన్సీ ద్వారా సరఫరా రాక అరటి పండ్లు అందిస్తున్నామని తెలిపారు

# గొప్పగా సైన్స్ డే ప్రదర్శన...




**అక్షర విజేత చీమకుర్తి**

స్థానిక చీమకుర్తి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ డే ప్రదర్శన సందర్భంగా ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వి విద్యార్థులచే విజ్ఞాన పరమైన ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ వై. రామకృష్ణ విచ్చేసి ప్రదర్శనను చూసి పిల్లల్లో సృజనాత్మకమైనటువంటి నైపుణ్యత కలిగిన సైన్స్ పరంగా మరెన్నో ప్రయోగాలను ప్రదర్శించాలని భవిష్యత్తులో సాంకేతికమైనటువంటి ప్రయోగాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా తమ సందేశాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదాని సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విశేష స్పందన 130 మందికి వైద్య పరీక్షలు



**అక్షర విజేత, తాండూరు** తాండూరు మండలం బెల్కటూర్ గ్రామ శివారులో ఆదాని సిమెంట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కరెంటు కోర్టులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ శరణు బసప్ప, మాజీ ఎంపీటీసీలు రాజ్ కుమార్, శివ కుమార్ లో పాల్గొన్నారు. ఆదాని గ్రూప్స్ సి ఎస్ ఆర్ నాగర్జున ఆధ్వర్యంలో అపోలో ఆసుపత్రి వైద్యులు 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు వీరిలో కొంతమందికి జనరల్ చెకప్, షుగర్ బిపి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు మరియు పెయిన్ క్లియర్ వంటి మందులు అందించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆదాని సిమెంట్స్ వారు కరెంటు గ్రామంలో సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు ఈ గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూనిఫాంలో బ్యాగులు అందించడం ఉందని గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదాని గ్రూప్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**అక్షరవిజేత కోదాడ.** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ ఎక్స్పో 2025 నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని,ఏఈ జీవన్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సృష్టిలో ప్రతిదీ సైన్స్ ద్వారానే ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాబోయే రోజులలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీకృష్ణ,ఆర్ఐ దండా వెంకటయ్య, ప్రిన్సిపల్స్ గోపాలస్వామి,వీరారెడ్డి,ప్రశాంతి,డీన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.